

చండూరులో స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్

# ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- కలెక్టర్ ఆర్వీ కర్ణన్

చండూరు, అక్టోబర్ 18 : రానున్న సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని నల్లగొండ కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. బుధవారం స్థానిక డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూములను నియోజకవర్గ ఎన్నికల అధికారి దామోదర్‌రావుతో కలిసి పరిశీలించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. ఆర్డీఓ కార్యాలయంలో సర్వే లైన్స్ సీసీ కెమెరాల నిఘా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులకు ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఆయన వెంట తాసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎలక్షన్ డీటీ దీపక్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ సైదులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## సీ విజిల్ యాప్‌పై అవగాహన కలిగి ఉండాలి

మునుగోడు, అక్టోబర్ 18 : సీ విజిల్ యాప్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. బుధవారం మునుగోడు తాసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీ విజిల్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, అందుకు సంబంధించిన ఫ్లెక్సీని కార్యాలయం ముందు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫొటోలు, వీడియో ఆధారాలతో ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట నియోజకవర్గ ఎన్నికల అధికారి దామోదర్‌రావు, తాసీల్దార్ నరేందర్ ఉన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం

- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 18 : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర గార్డెన్స్‌లో బుధవారం జరిగిన బీఆర్‌ఎస్ మండల స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ స్థాయిలో ముఖ్య నాయకులు, కార్యరకర్తల అభిప్రాయ బేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని సూచించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తునన్నారని తెలిపారు. మునుగోడులో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. దేశంలో ఇప్పటి వరకు ఏ పార్టీ ఇంత గొప్పగా మ్యానిఫెస్టో విడుదల చేయలేదన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెసోత్తో ప్రతిపక్షాల్లో వణుకు పుడుతుందన్నారు. కాంగ్రెస్ మాయ మాటలు నమొద్దని ప్రజలకు సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మిదేవిగా అమ్మవారు


నరసింహులగూడెంలో పూజలు చేస్తున్న భక్తులు

నాంపల్లి, అక్టోబర్ 18 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని నర్సింహులగూడెంలో బుధవారం అమ్మవారు మహాలక్ష్మిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలోని బల్గూరి విష్ణువర్ధన్, బలుగూరి అంజయ్య, జయమ్మ,, జనార్దన్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

నాంపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని స్వాములవారిలింగోటం గ్రామానికి చెందిన బీఆరఎస్ ముఖ్యకార్యకర్త బిక్కం భిక్షమయ్య తల్లి బెక్కం సాలమ్మ బుధవారం మృతి చెందింది. రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం లక్ష్మీపురంలో సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి తండ్రి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.


లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

మునుగోడు, అక్టోబర్ 18 : మండలంలోని రత్తిపల్లికి చెందిన ఇద్దరికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులను బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శివార్ల వెకన్నయాద్ బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బొమ్మగోని లింగస్వామిగౌడ్, జిట్టగోని పరమేశ్‌యాదవ్, సైదులుయాదవ్, బొమ్మగోని యాదయ్య గౌడ్, శ్రీను, బొడ్డుపల్లి శంకర్, గాదె భిక్షమయ్య, ముత్యాలు, శంకరయ్య, నరేందర్, శంకర్, లింగస్వామి పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు గురువారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సర్వారంలో 20నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

గరిడేపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని సర్వారం గ్రామంలో గల లక్ష్మీనర్సింహ భజరంగ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి మూడు రోజుల పాటు ఉమ్మడి ఏపీ రాష్ట్రస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలిచిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.20,116, ద్వితీయ బహుమతి రూ.15,116, తృతీయ బహుమతి రూ.12,116, చతుర్థ బహుమతి రూ. 8,116, పంచమ బహుమతి రూ.6,116, షష్టీ బహుమతిగా రూ.4,116 అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అన్ని విభాగాల్లో వ్యక్తిగత బహుమతులు సైతం అందించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలిచిన వారు 9640346207 నంబర్‌ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.


జాతీయ అవార్డు అందుకుంటున్న మీసాల గణేశ్

## మీసాల గణేశ్‌కు జాతీయ అవార్డు

భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 18: బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ నాలుగొవ నేషనల్ కాన్ఫరెన్స్‌లో భూదాన్‌పోచంపల్లి మండలం భీమనపల్లికి చెందిన ప్రముఖ జానపద కళాకారుడు మీసాల గణేశ్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ఏటా ఉద్యమకారులు, సంఘ సేవకులు, కవులు రచయితలు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు.


నాంపల్లిలోని ప్రభుత్వ జూనియర్ బతుకమ్మలతో అధ్యాపకులు

## ఘనంగా బతుకమ్మ సంబురాలు

నాంపల్లి, అక్టోబర్ 18 : నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు, అధ్యాపకులు శిరీష, శైలజ, సమత, రజియా, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ నూతన కమిటీ

పెన్‌పహాడ్, అక్టోబర్ 18 : బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ నూతన కమిటీని ధరావత్ అజయ్‌నాయక్ ఆధ్వర్యంలో పెన్‌పహాడ్ మండల కేంద్రంలో బుధవారం ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా రమావత్ గోపి, భర్మవత్ కృష్ణ సందీప్, అధ్యక్షుడిగా ధరావత్ రమేశ్‌నాయక్, ఉపాధ్యక్షులుగా వాంకుడోతు కళావతి, గుగులోకి ఇందిరా, ధరావత్ సంధ్య, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ మనోజ్‌నాయక్, కోశాధికారిగా అజ్మీరా హుస్సేన్‌నాయక్, కార్యదర్శులను ఎన్నుకున్నారు.


పాచిల్ల శివారులో కారును తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ యాకన్న

## నగదు పట్టివేత

గుండాల, అక్టోబర్ 18 : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గుండాల మండలం పాచిల్ల శివారులో చెక్‌పోస్ట్ వద్ద బుధవారం రూ.2,16,000 నగదును పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ యాకన్న మాట్లాడుతూ సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తే సీజ్ చేస్తామని తెలిపారు.

## రైతులకు ఇచ్చిన హామీల అమలులో కేంద్రం విఫలం

బొాడ్రాయిబజార్, అక్టోబర్ 18 : రైతు చట్టాలు రద్దు చేయాలని ఆందోళన చేసిన రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. బుధవారం సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా రెండోరోజు విఘ్నేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జరిగిన శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్‌ను మార్చేది సోషలిజమేనని అన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకుని ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ సునీతపై ఆరోపణలు మానుకోవాలి

- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, ఎంపీపీ సుధీర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్

బొమ్మలరామారం, అక్టోబర్ 16 : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అసత్య ఆరోపణలు మానుకోవాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. యాదాద్రిని సీఎం కేసీఆర్ 2వేలకోట్ల నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు పూర్తిచేయడాన్ని చూసి ప్రతిపక్ష నేతలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికు దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మెడబోయిన గణేశ్, మండల సెక్రటరీ జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి, కొండోజు ఆంజనేయులు, సురేందర్ రెడ్డి, ఉపేందర్, రాజు పాల్గొన్నారు.